నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శనివారం 21 జనవరి 2023



సీపీఎస్ విధానాన్ని రద్దు చెయ్యాలి : యూటీఎఫ్

మహబూబ్ నగర్ : కేంద్ర ప్రభుత్వం తక్షణమే పీఎఫ్ ఆర్‌డిఏ చట్టాన్ని రద్దుచేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ప్రవేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా శుక్రవారం మహబూబ్నగర్ పట్టణంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో టీఎస్ యూటీ ఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతులు,బదిలీలు పారదర్శకంగా చేపట్టాలనివారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్యే ఎన్నికల్లో పాపన్న గారి మాణిక్ రెడ్డిని గెలిపించాలని వారు కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్. వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కె రవికుమార్, రాష్ట్ర సీనియర్ నాయకులు ఎస్ కిష్టయ్య, జిల్లా కార్యదర్శి హేమంత్ కుమార్, అర్బన్ మండల అధ్యక్షులు శంకర్ నాయక్ ఉపాధ్యక్షులు కథలయ్య , రామదాసు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటా

నవతెలంగాణ- మహమ్మదాబాద్



మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామంలో మంగలి అనంతయ్య అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి అనుచరులు ద్వారా మృతుని కుమారుడు ఆంజనేయులుకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుకాసురుల ఇష్టారాజ్యం

- పగలు ఎడ్లబండ్లు, రాత్రిపూట ట్రాకర్లు
- ఇసుక అక్రమార్కులు
- వట్టిపోతున్న దుందిబీ నది
- పట్టని పాలకులు... ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలోని అడ్డాకుల, అలంపూర్, గాద్వాల ప్రాంతాలలోనూ... ఇసుక మాఫియా ఆగడాలకు అంతూ లేకుండాపోతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు పోలీసులకు ఎన్ని సార్లు విన్నవించుకున్నా... ప్రయోజనం లేకుండా పోయిందని వాగు సమీప గ్రామాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పోలీసులు, రెవెన్యూ, మైనింగ్‌లకు చెందిన అధికారులు ఉదాసీనత వల్లనే ఇసుక అక్రమంగా తరలిపోతోంది.నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో కంసాన్‌పల్లి, ఉప్పునుంతల, డిండి చింతపల్లి, పోతిరెడ్డిపల్లి, రఘుపతిపేట, రామగిరి, నడిగడ్డ, మేడిపూర్ గ్రామాల నుంచి రాత్రిపగలు తేడా లేకుండా ఇసుకను తరలిస్తున్నారు.ఎవరికైనా ఇసుక అవసరం ఉంటే ఎడ్ల బండ్ల మీద తీసుకెళ్లాని గ్రామంలో తీర్మానం చేశారు. డంప్ చేసిన ఇసుకను రాత్రి పూట రహస్యంగా పట్టణాలకు తరలిస్తున్నారు. ప్రతి రోజు వందల ట్రాక్టర్ల ఇసుక జిల్లా పొలిమెరలు దాటిపోతోంది. అధికారిక లెక్కల ప్రకారమే రోజు 5 నుంచి 10 కోట్ల విలువైన ఇసుకను అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇసుక అక్రమాలకు అరికట్టాలని పలువురు కోరారు.



కృష్ణానదికి ఉపనదిగా ఉన్న దుందుబీ ఇసుకకు పెట్టింది. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి డిండి రిజర్వాయరు వరకు 100 కిలోమీటర్ల వరకు నది విస్తరించి ఉంది. ఈ వాగులో ఇసుక పుష్కలంగా ఉంది. ఇసుక విషయంలో ఒక నిర్దిష్టమైన విధానం లేక పోవడం వల్ల ఇసుక మాఫియా అడ్డుదారులు తొక్కుతున్నారు.



పగలంతా ఎడ్లండ్లతో గ్రామ శివారులో డంపు చేసి రాత్రి వేలల్లో ట్రాక్టర్ల చేర చేరవేస్తున్నారు.

జడ్చర్లలో ఫిల్టర్ ఇసుక తయారి...!

నవ తెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలో పట్టపగలు ఫిల్టర్ ఇసుకను యథేచ్చగా చేస్తున్నారంటే ఇసుక మాఫియా ఏ స్థాయిలో ఉందో చెప్పనక్కర్లేదు. ప్రభుత్వం ప్రజలకు తాగునీరు అందించేందుకు చేపట్టిన మిషన్ భగీరథ పంపు హౌస్ సమీపంలో ఫిల్టర్ ఇసుక చేస్తున్నారంటే వీరి వెంట నాయకులు ఉన్నారా లేక అధికారులు అండదండలా అనే విషయం తెలియాల్సి ఉంది. మిషన్ భగీరథ నీరు ఫిల్టర్ అయ్యాక వృధా నీటిని సమీపంలో నీ చెరువులోకి మళ్ళించగా ఆ కాలువలో మోటారు వేసుకొని స్తంభాలకు కరెంటు చోరీ చేసుకుంటూ దర్జాగా ఫిల్టర్ ఇసుకను తయారు చేస్తున్నారంటే విద్యుత్, రెవెన్యూ పోలీసు తదితర శాఖల అధికారులకు తెలియకుండా ఉంటుందా అని ప్రజలు వాపోతున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టి వేత : సిఐ రమేష్ బాబు

పట్టణంలో మిషన్ భగీరథ సమీపంలో పీటర్ ఇసుక తయారు చేస్తున్న ఒక ట్రాక్టర్ అదుపులోకి తీసుకోవడం జరిగింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాం.

ఇసుక విధానం అమలు చేయాలి

ఇసుక విషయంలో పోలీసులు, రెవెన్యూ సిబ్బంది అలసత్వం కనబరుస్తున్నారు. దీంతో రోజుకు వందల ట్రాక్టర్ల ఇసుక బయటకు తరలిపోతుంది.ఎవరైనా గ్రామస్తులు అడ్డుకుంటే దాడులకు పాల్పడుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ ఇసుక విధానం అమలు చేయాలి. అప్పుడే ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడుతోంది.

గోవర్ధన్‌రెడ్డి మాజీ సర్పంచు, నడిగడ్డ తెలకపల్లి

26న శకటాలను రూపొందించాలి : కలెక్టర్

మహబూబ్ నగర్ : ఈ సంవత్సరం నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు అవ సరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల విషయమై శుక్రవారం ఆయన నూతన కలెక్టరేట్ లోని తనచాంబర్లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఎప్పటిలాగే ఈ సంవత్సరం సైతం వివిధ శాఖల ద్వారా సాధించిన అభివృద్ధి కార్యక్రమాలపై సందేశం తయారు చేయాలని తెలిపారు.సిపిఓ దశరథ్ ను ఆదేశించగా,ఆయా శాఖల అధికారులు వారి శాఖల ప్రగతిని తెలిపే విధంగా శకటాలను రూపొందించాలని, అదేవిధంగా డిఆర్డిఓ ,విద్య, వైద్య ఆరోగ్య, మిషన్ భగీరథ, ఆటవి,సంక్షేమ తదితర శాఖలు శకటాలను రూపొందించాలని చెప్పారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్య శాఖ,పౌర సంబంధాల శాఖ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యే వారి కోసం అవసరమైన టేంట్లు, తాగునీరు, తదితర ఏర్పాట్లు చేయాలని ,ఏర్పాట్ల లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని అన్నారు. కాగా గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,రెవెన్యూ అదనపు కలెక్టర్ కె .సీతారామరావు జిల్లా అధికారులతో సమావేశమయ్యారు.

'మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాలకు అందించాలి '



మహబూబ్ నగర్ : మిషన్ భగీరథ ద్వారా గ్రామాలకు అందిస్తున్న మంచినీరు అన్ని గ్రామాలకు అందాలని జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ లో తన ఛాంబర్ లో ఏర్పాటుచేసిన 3వ స్థాయి సంఘం సమీక్షలో పాల్గొని సమీక్షించారు మాట్లాడుతూ వచ్చేనెల జనరల్ బాడీ వరకు సమస్య ఉన్న 13 గ్రామాలు మిగతా గ్రామాలలో మిషన్ భగీరథ త్రాగునీరు సమస్య లేకుండా చూడాలన్నారు పిఆర్ శాక ద్వారా నిర్వహిస్తున్న రోడ్స్ అంగన్వాడి భవనాలు.వర్క్ నాట్ స్టార్టెడ్ స్టార్ట్ కావాలని ప్రోగ్రెస్ లో ఉన్న వాటిని క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించాలని అన్నారు ఉపాధి కోసం పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే యువతకు డైరీ ఫామ్. సెరికల్చర్. పౌల్ట్రీ. శిక్షణతో పాటు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ రుణాలు అదేవిధంగా చూడాలన్నారు ఉపాధి హామీలో పేమెంట్స్ ఆలస్యం కాకుండా చూడాలన్నారు నేతన్నలు ప్రభుత్వం అందిస్తున్న బీమాను సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

అక్రమ కట్టడం కూల్చివేత

నవతెలంగాణ - మహమ్మదాబాద్

మండల కేంద్రంలో పశువుల వైద్యశాల ఆవరణలో ఆక్రమంగా నిర్మిస్తున్న కట్టడం కుల్చివేశారు. వివరాల్లోకి వెళితే, గ్రామ కంఠంలో గల పశువైద్యశాల ఆవరణలో ఖాళీ స్థలం తమదిగా భావించి ప్రైవేట్ వ్యక్తులు నిర్మిస్తున్న కట్టడానికి గ్రామపంచాయతీ అనుమతులు లేవంటూ, అలాగే ఆ స్థలం పూర్తిగా గ్రామ కంఠంలోని గ్రామానికి చెందినది అని ఒకసారి గ్రామకంటానికి కేటాయించబడిన భూమి తిరిగి ప్రైవేట్ వ్యక్తులపై వ్యవసాయ పొలంగా మార్పు జరగడం అనేది నిబంధనలకు విరుద్ధమన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది శుక్రవారం గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో కట్టడాన్ని కూల్చివేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పార్వతమ్మ రాజేశ్వర్ మాట్లాడుతూ, ప్రస్తుతం పశు వైద్యశాలలో నిర్మిస్తున్న కట్టడం గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మిడ్జిల్ : మండలంలోని మున్ననూరు గ్రామ శివారులోని టోల్గేట్ వద్ద బైకు డివైడర్ కు ఢీకొని తీవ్రంగా గాయపడి యూసుఫ్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు సానికులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని చిలువేరు గ్రామానికి చెందిన యూసుఫ్ మండల కేంద్రానికి వస్తు మున్నూరు గ్రామ శివారులోని టోల్ ప్లాజా వద్ద బైకు అదుపుతప్పి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108లో జిల్లా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి తీవ్రంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలించారు. హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందు గురువారం రాత్రి మృతి చెందారని ఎస్సై రామలాల్ నాయక్ తెలిపారు.

కంటి వెలుగు ద్వారా నాణ్యమైన సేవలు : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబ్ నగర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం లో నాణ్యమైన సేవలు చూసి ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు అన్నారు. ముఖ్యంగా కంటి వెలుగు కింద ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రీడింగ్ కళ్లద్దాలు,చాలా బాగున్నాయని, నాణ్యతతో కూడుకున్నాయని, మంచి డిజైన్ తో అందంగా కూడా ఉన్నాయని అంటున్నారని తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని రామయ్య భౌలీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఏర్పాటుచేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కంటి వెలుగు వైద్య శిబిరానికి వచ్చిన పలువురుతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య శిబిరంలో కంటి పరీక్షల కోసం వచ్చే వారి కోసం చేసిన ఏర్పాట్లు ఎలా ఉన్నాయని ? ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసు కున్నారు. అంతేకాక ప్రభుత్వం సరఫరా చేసిన కళ్లద్దాలు ఎలా ఉన్నాయని? అడగగా చాలా బాగున్నాయన్నారు. ప్రైవేటు క్లినిక్ ల లో ఇచ్చిన మాదిరిగా కంటి అద్దాలు ఉన్నాయని, , వైద్య శిబిరాలలో వైద్యులు కంటి పరీక్షను బాగా చేయటమే కాకుండా, త్వరగా పరీక్షలు పూర్తయ్యేలా చేస్తున్నారని, ఆటో రిఫ్రాక్టర్ వంటి యంత్రాల ద్వారా దృష్టిలోపాన్ని పరీక్షించడంతో పాటు, అక్కడికక్కడే లెన్స్ ద్వారా కూడా పరీక్షలు చేసి ఎవరికి ఎలాంటి అద్దాలు కావాలో ఇవ్వడం, ప్రిస్క్రిప్షన్ చేయడం చాలా బాగుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదేవిధంగా రీడింగ్ అద్దాల అవసరమైన వారికి తక్షణమే ఇస్తున్నట్లు తెలిపారు.కలెక్టర్ వెంట వైద్యాధికారులు పాల్గొన్నారు.

బాలానగర్ : ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి అన్నారు.శుక్రవారం బాలానగర్ మండల కేంద్రంలో ఆమె పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కృష్ణారావు వైద్యాధికారి పలువురు ఉన్నారు.



కంటి వెలుగు శిబిరాల దగ్గర పోలీస్ బందోబస్తు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు శిబిరాల దగ్గర పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఈ సిగ్నల్ దగ్గర పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి కంటి వెలుగు శిబిరాలకు వచ్చేవారు అందరికీ పద్ధతి పాటిస్తూ డాక్టర్లకు సహకరించే విధంగా మా పోలీసులు పర్యవేక్షిస్తున్నారని వారు అన్నారు. పటిష్టమైన పోలీస్ బందోబస్త్ మధ్య విజయవంతంగా కొనసాగబడుతున్నది, ఈ కార్యక్రమము ముగిసే వరకు ఆయా ప్రాంతాలలో సంబంధిత పోలీస్ అధికారులు బందోబస్తును ఏర్పాటు చేసి ఏలాంటి ఆటంకాలు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పి పోలీసులు ఆదేశించారు.

గంగపూర్ జాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

జడ్చర్ల : లక్ష్మిచెన్నకేశవ స్వామి జాతర మహోత్సవలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డిని ఆలయ ధర్మ కర్త మండలి నాయకులు, కార్యనిర్వాహక అధికారి ఆహ్వాన పత్రిక అందజేసి సన్మానించారు. శుక్రవారం ఎమ్మెల్యే స్వగృహం లో ఆయనను కలిసిన నాయకులు ఈ నెల 25వ తేదీ నుంచి మండలంలోని గంగపూర్ గ్రామంలో వెలసిన చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవలకు జరపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు రాములు, గోవర్ధన్ రెడ్డి, ఈఓ శ్రీనివాస్, పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం పారంభం

గండీడ్ : మండల పరిధిలోని కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న నాలుగో విడత పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. పశు వైద్యాధికారి రాంప్రసాద్ ఆధ్వర్యంలో 39 పశువులకు గర్భకోశ పరీక్షలు, 45 దూడలకు నట్టల నివారణ మందులు, 300 గొర్రెలకు చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ జ్యోతి, ఎంపీటీసీ రాధమ్మ, పశు వైద్యసిబ్బంది సమీర్, మంగమ్మ జయంతి, గోపాల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతుకు ఘన సన్మానం

జడ్చర్ల : జడ్చర్ల వ్యవసాయ మార్కెట్‌లో పల్లికి అధిక ధర రావడంతో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దానిష్ ఆధ్వర్యంలో రైతు శ్రీశైలం ను ఘనంగా సన్మానించారు. శుక్రవారం పల్లి విక్రయానికి వచ్చిన రైతుకు గరిష్ఠ ధర 8428/- రావడంతో ఆయనను సన్మానించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ నవిన్ కుమార్, మార్కెట్ డైరెక్టర్లు సుభాన్, కంచుకోట గోపాల్,పొల వినోద్,వేంకటయ్య, కమిషన్ ఎజెంట్ పరుశవేది, శ్రీనివాస ట్రేడర్స్ నిర్వాహ కులు, కార్మిక విభాగం నియేజక వర్గ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశత్తు మూడు గుడిసెలు దగ్ధం

మహమ్మదాబాద్: మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో షార్ట్ సర్క్యూట్,గురై పూరి గుడిసె దగ్ధమైనట్లు తెలిపారు. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జూలపల్లి గ్రామానికి చెందిన వడ్డే రాములు గుడిసె షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమై గుడిసెలో ఉన్న సిలిండర్ పేలి పక్క పక్కనే ఉన్న వడ్డే వెంకట్ రాములు,వడ్డే వెంకటమ్మ గుడిసెలు పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు.గ్రామ సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఇప్పించినట్లు తెలిపారు. మూడు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు తెలిపారు

టైలర్ ను ఆదుకోవాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ -మిడ్జిల్

మిడ్జిల్ మండలంలోని వివిధ గ్రామాల్లో టైలర్ వృత్తినే నమ్ముకొని జీవిస్తూ ఎంతోమంది ఉపాధి లేక కుటుంబాన్ని పోషించలేక ఇబ్బందులు పడుతున్నామని టైలర్లను ప్రభుత్వము ఆదుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి హైదరాబాద్ నివాసంలో మిడ్జిల్ టైలర్ల సంఘం ఆధ్వర్యం లో వినతి పత్రాన్ని అందజేశారు. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన మిషన్లను ప్రభుత్వమే ఉచితంగా అందజేయాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్ సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాసులు, నరసింహ, సద్దాం, రమేష్, రవి ,ప్రశాంత్ ,శేఖర్ ,నారాయణ, బాలస్వామి, శంకర్ శ్రీను పాల్గొన్నారు

దళిత గిరిజన ఆత్మగౌర దండోరా బహిరంగ సభను

విజయవంతం చేద్దాం

- యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కే. రాము, పీసీసీ నాయకులు నాగం జనార్ధన్ రెడ్డి

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : 22న దళిత గిరిజన ఆత్మగౌర దండోరా బహిరంగ సభ విజయవంతం చేద్దామని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోడి ధర రాము, డీసీసీ నాయకులు నాగం జనార్ధన్ రెడ్డి అన్నారు. కొల్లాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొడిదల రాము,నాగర్ కర్నూల్ జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు రామ్ యాదవ్ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనవరి 22,వ తేదీన జరగబోయే దళిత గిరిజన ఆత్మగౌరవ దండోరా సభ విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ గిరిజనులపై దాడులు గత తొమ్మిది సంవత్సరాల నుంచి నిజంగా ఎస్సీ, ఎస్టీలపై ముఖ్యమంత్రి కేసీఆర్ సానుభూతి చూపించలేదన్నారు. 75 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ ఎస్టీలకు గిరిజనులకు అడవి దున్నుకున హక్కులకు పట్టాలు ఇచ్చిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ రైతులకు గిట్టుబాటు ధర రుణమాఫీ ఇందిరమ్మ ఇండ్లు, బడుగు బలహీన వర్గాలకు జీవనం ఉపాధి కలిగించిన పార్టీ కాంగ్రెస్ ది మధ్యతరగతి కుటుంబానికి ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఉచిత ఆరోగ్య పథకం ఉచిత విద్య 11 రకాల సరుకులు రేషన్ బియ్యం ఉచితంగా అందించింది మరి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకే రకం బియ్యం పంపిణీ చేస్తుందన్నారు.టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్యకి శాలువాతో సన్మానించారు నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు రామ్ యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొడిదల రాము, కొల్లాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరశురాం, టౌన్ కాంతా రావు ,కోడేరు మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, టౌన్ యువ జన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమయ్య , కొల్లాపూర్ మండల్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటం మౌలాలి,కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం శివానందం, టౌన్ మాజీ వాడు నెంబర్ నడివీటి వెంకటస్వామి, మల్లేశ్వరం గ్రామ రామచందర్, కురుమయ్య, జడ్పీటీసీ రోహిణి, నార్లాపూర్ రాము, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత

గండీడ్ : మండల పరిధిలోని రుసుంపల్లి గ్రామంలో శుక్రవారం తుప్పుడా. రాజు అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మహేష్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ,బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ యాదయ్య గౌడ్ ద్వారా వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా వెన్నచెడ్ గ్రామానికి చెందిన ఒగ్గు మాడప్ప మరణించిన విషయం తెలుసుకున్న డిసిసిబి మనోహర్ రెడ్డి బీఎంఆర్ సభ్యుల ద్వారా వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. రిత్విక్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపి రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్లారెడ్డి, అశోక్ రెడ్డి, పులిందర్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

అమరచింత : తెలంగాణ రైతు సంఘం(ఏఐకేఎస్) క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. శుక్రవారం మదనపురం మండలకేంద్రంలోని తెలంగాణ రైతు సంఘం నూతన సంవత్సర2023 వ క్యాలెండర్‌ను మదనపురం జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, రైతుబంధు సమన్వయకర్త రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రామ్ నారాయణ, వనపర్తిసీపీఐ జిల్లా కార్యదర్శి కే విజయరాములు, సీపీఎం మదనపురం మండల కార్యదర్శి ఎస్ రాజులు నూతన సంవత్సర క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రైతు సంఘం రైతుల సమస్యలు, రైతుల హక్కుల పరిష్కారం పట్ల అనేక ఉద్యమాలను చేస్తూ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్ నారాయణ, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సీ. ప్రసాద్ పాల్గొన్నారు.

సీఈఓకు సన్మానం



కొత్తకోట : వనపర్తి జిల్లాకు బదిలీపై వచ్చిన సీఈఓ శ్రావణ కుమార్‌ను సన్మానించారు. శుక్రవారం కొత్తకోట మండలంలో నిర్వహి స్తున్న 'కంటివెలుగు' పర్యవేక్షించడానికి వచ్చిన సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుంతమౌనిక మల్లేష్‌లు సీఈఓను శాలువాతో సన్మానించారు. జిల్లాలో మీ బాధ్యతలు విస్తరించి పేరు పొందాలని ఆకాంక్షించారు. కార్య క్రమంలో ఎంపీడీవో శ్రీపాద, సీనియర్ అసిస్టెంట్ కిరణ కుమార్‌రెడ్డి , సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశం కోసం బీఆర్ఎస్



- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

నవ తెలంగాణ - వనపర్తి

నాడు రాష్ట్రం కోసం టీఆర్ఎస్ ఆవిర్భవిస్తే నేడు దేశం కోసం బీఆర్ఎస్ ఆవిర్భవించి లౌకిక శక్తులను ఏకం చేయాల్సిన సందర్భం ఏర్పడిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరిన శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామానికి చెందిన వార్డు మెంబర్ గంధం రమేష్, బండారు వెంకటయ్య, సురేష్, ఈరపాగ రాముడు తదితరులు 25 మంది ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కండువాలు కప్పి పార్టీలోకి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టుదలకు మారు పేరు కేసీఆర్ అని, తలుచుకుంటే ఏదయినా సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఏర్పాటుతో దేశ రాజకీయాల్లో పెను మార్పులు రాబోతున్నాయని చెప్పారు. రైతు గురించి ఆలోచించిన ఏకైక నేత సీఎం కేసీఆర్ అన్నారు. అభివృద్ధి చేస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ దేశాన్ని అన్ని రంగాలలో భ్రష్టుపట్టిస్తున్నదన్నారు. పెట్రోల్, డీజిల్ , గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచిందన్నారు. బీజేపీ మోసానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు వేచి చూస్తున్నారన్నారు.అంతకుముందు ప్రమాదవశాత్తు మరణించిన వనపర్తి పీర్లగుట్టకాలనీ బీఆర్ఎస్ కార్యకర్త కొమ్ము గోవిందు కుటుంబానికి పార్టీ భీమా నుంచి మంజూరైన రూ.2 లక్షల చెక్కును గోవిందు సతీమణి కొమ్ము లక్ష్మికి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు చేయాలి



నవ తెలంగాణ - వనపర్తి

ఈ నెల 26న నిర్వహించే "భారత గణతంత్ర దినోత్సవ" వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డీ. వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ ప్రజావాణి సమావేశహాల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీవో పర్యవేక్షణలో నిర్వహించే వేడుకలలో ఆం అండ్‌బీ అధికారులు డయాస్, బరికేడ్స్, మైక్ సిస్టం చే యాలని, మున్సిపల్ అధికారులు శానిటేషన్ పనులు చేపట్టాలని, విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. హార్టికల్చర్ శాఖ పూలు, పోడియం ఏర్పాటు చేయాలని, సివిల్ సప్లై శాఖ స్వీట్స్, స్నాక్స్ వంటి ఏర్పాటు చేయాలని, డీఈవో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలపై 12 వరకు స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. గణతంత్ర దినోత్సవాని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీవో పద్మావతి, డీఎస్పీ ఆనందరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశైలం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్

వనపర్తి : శ్రీశైలం నిర్వాసితుల సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1986లో ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు శ్రీశైలం ప్రాజెక్టు జలవిద్యుత్ కేంద్రం శంకుస్థాపన చేశారని చెప్పారు. ఆనాడు కొల్లాపూర్ ప్రాంతంలో 18 గ్రామాలు కొల్లాపూర్ చిన్నంబావి మండలాలు పెబ్బేరు మండలం నాలుగు గ్రామాలు అలంపూర్ 60 గ్రామాలు భూములు వెలకట్టి నీటిముంపునకు గురయ్యాయని అన్నారు. రాయలసీమ ప్రాంతంలో అనేక గ్రామాలు మునిగిపోయాయన్నారు. రాయలసీమలో అందరికీ ఉద్యోగాలు భూములకు నష్టపరిహారం ఇచ్చిం దన్నారు. 2008లో సీపీఎం ఆధ్వర్యంలో గద్ద బస్వాపురం నుంచి హైదరా బాదులోని ఇందిరా పార్క్ వరకు 300 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ధర్నా, సభ నిర్వ హించామని పేర్కొన్నారు.ఈ సమస్యపై అప్పటి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి శ్రీశైలం నిర్వాసితుల సమస్యలపై ఎమ్మెల్సీ కా మ్రేడ్ చైరుపల్లి సీతారాములు నాయకత్వంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో రిలే దీక్షలు నిరా హార దీక్షలు సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టామని ఈ సందర్భంగా గుర్తుచేశారు. నిరసన కార్యక్రమాల సందర్భంగా అప్పటి మహబూబ్నగర్ కలెక్టర్ గిరిజ శంకర్ స్పందించి చర్యలు తీసుకున్నారన్నారు. 11 వేల కుటుంబాలు 4000 మంది అర్హులుగా గుర్తించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ గారు కొల్లాపూర్ వనపర్తి గద్వాల పార్గల్ మండలం కేంద్రాల్లో ఎన్నికల ముందు బహిరంగ సభలో శ్రీశైలం నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 2018 లో ఎన్నికల ముందు కొల్లాపూర్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ నుంచి తాను గెలిస్తే శ్రీశైలం నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన హర్షవర్ధన్ రెడ్డి హామీని మరిచిపోయి తర్వాత అధికార పార్టీలో చేరారని శ్రీశైలం నిర్వాసితుల సమస్యను పరిష్కారం చేయలేదన్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ స్పందించి అర్హులకు ఉద్యోగాలు ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో మలో పోరాటానికి సిద్ధమవుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మహిళల హక్కుల సాధనకై ఉద్యమించాలి



నవతెలంగాణ - పానగల్

మహిళా హక్కుల సాధనకై ఉద్యమించాలని వనపర్తి జిల్లా మహిళా సంఘం సహాయ కార్యదర్శి సాయిలీల అన్నారు. శుక్రవారం మండలంలోని తెల్లరాళ్లపల్లి తండాలో మహిళా సంఘం ఐద్వా మహిళా సంఘం శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనిత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం ఉద్దేశించి ఐదో మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. మహిళల సమస్యలన్నింటినీ పరిష్కరించాలన్నారు. మహిళా సమస్యల సాధనకై ప్రతి మహిళా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు చిట్టెమ్మ గ్రామ కార్యదర్శి అనిత గ్రామ సర్పంచ్ శాంతమ్మ నేజి భారతి పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ- పానగల్ నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని అంగడిపేటలో మైనర్ పై గ్యాంగ్ రేప్ చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అత్యాచార ఘటనలు నివసిస్తూ మండలం పిల్లల పల్లి గ్రామంలో 5వ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సాయిలీల మాట్లాడుతూ అత్యాచార ఘటనపై ఫాస్ట్ ట్రాక్కోర్టు ఏర్పాటు చేసి తక్షణమే నిందితులకు శిక్ష విధించాలని కోరారు. బాధిత కుటుంబానికి 50 లక్షలు ఇవ్వాలని, ఈ ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ స్పందించాలన్నారు. గుర్రంపూడ్ మండలం మైలాపురం గ్రామానికి చెందిన మైనర్ను నమ్మబలికించి కారులో ఎక్కించుకొని అంగడిపేటలోని వస్త్ర దుకాణం లోకి తీసుకెళ్లి గ్యాంగ్ రేప్ చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. సత్వరమే మహిళా కమిషన్ చైర్మన్ బాధిత కుటుంబాన్ని సందర్శించి భరోసా కల్పించాలని కోరారు. లేని పక్షంలో జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఐద్వా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెల్లరాళ్లపల్లి గ్రామ అధ్యక్షురాలు పావని, సుశీల, బక్కమ్మ, రజిత, పద్మ బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేరళ విధానం అమలు చేయాలి

వనపర్తి : ప్రభుత్వ ఉన్నత విద్యాలయాల్లో చదివే విద్యార్థినులందరికీ పిరియడ్స్, మెటర్నిటీ సెలవులు రాష్ట్రంలోనూ ప్రవేశపెట్టాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కేతేపల్లి మాజీ సర్పంచ్ పీ. కళావతమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం వనపర్తిలో విలేకరులతో ఆమె మాట్లాడారు. పీరియడ్స్ సమయంలో ఇబ్బందుల దృష్టితో కేరళ రాష్ట్రంలో ఒక కొచిన్ యూనివర్సిటీ దేశంలో తొలిసారిగా అమ్మాయిలకు నెలసరి (పీరియడ్స్)కి సెలవుల విధానం అమలులోకి తెచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సెలవుల ప్రకారం పరీక్షలకు నిర్ణీత హాజరు శాతానికి కొంత మినహాయింపు ఇచ్చారన్నారు. అదే స్ఫూర్తితో అన్నింటికీ దీన్ని వర్తింపజేస్తూ తాజాగాప్రభుత్వం నిర్ణయం తీసుకొందని ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రంలోనూ ప్రవేశపెట్టాన్నారు. మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు జయ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాడెద్దులు రైతు ఇంటికి శుభసూచకం: మంత్రి నిరంజన్‌రెడ్డి



నవ తెలంగాణ - పెబ్బేరు

కాడెద్దులు రైతు కుటుంబానికి శుభసూచక మని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరుమండల కేంద్రంలో చౌడేశ్వరి దేవి జాతర సందర్భంగా నిర్వహిస్తున్న బండలాగుడు పోటీలు, క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయం చేయకపోతే తిండి గింజలు కరువై మానవ మనుగడ కష్టంగా మారుతుందని అన్నారు. రైతు లేకుంటే ఆహారం లేదని అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణతో ట్రాక్టర్లు వాడుతున్నా భూమి ఉన్న రైతు ఖచ్చితంగా కాడెద్దులను ఉంచుకోవాలని సూచించారు. ట్రాక్టర్ నుంచి వచ్చే పొగతో కాలుష్యం .. పశువుల నుంచి వచ్చే పేడతో పంట దిగుబడి అధికంగా ఉంటుందని గుర్తు చేశారు. పశుజాతిని పాడి కోసం, పెంట కోసం, వ్యవసాయం కోసం ప్రోత్సహించా లని అన్నారు. ఎడ్లబండ్ల పోటీలు, బండలాగుడు పోటీలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని, వ్యవసాయ భూములను సారవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. పెబ్బేరులో బండలాగుడు, ఎడ్లబండ్ల పోటీలతో పాటు ఆవుల అందాల పోటీలను నిర్వహించడం అభినందనీయ మంత్రి అన్నారు. అనంతరం అంబేద్కర్ భవన్‌లో, అయ్యవారిపల్లిలో 'కంటివెలుగు' శిబిరాలను సందర్శించారు. పెబ్బేరుకు చెందిన రైతు నాలుగు ఎకరాలలో బంగినపల్లి నీలంరసాల మామిడి రకాన్ని సాగు చేస్తూ 25 టన్నుల వరకు దిగుబడి సాధిస్తున్న రైతులు సిద్దేశ్వర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డిలను మంత్రి అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రె స్వామి, నాయకులు బుచ్చారెడ్డి,, వనం రాముల యాదవ్, హరిశంకర్ నాయుడు, సాయినాథ్ కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ వెరిఫికేషన్‌ను వందశాతం పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



వనపర్తి : పదిహేను రోజుల్లోగా పీఎస్ఈ ఓటర్ల జాబితా ఫీల్డ్ వెరిఫికేషన్ వందశాతం పూర్తి చేయాలని కలెక్టర్‌లకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారి, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టీ. రవికిరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్లతో జాతీయ ఓటర్ దినోత్సవం, పీఎస్ఈ ఎంట్రీ ధృవీకరణ, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, ఓటర్ ఐడీతో ఆధార్ అనుసంధానం ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న "జాతీయ ఓటరు దినోత్సవం" ను పురస్కరించుకొని నూతన ఓటరు జాబిత, ఓటర్ కార్డుల పంపిణీ చేపట్టాలని అన్నారు. రాబోయే 15 రోజుల్లో ఓటరు జాబితాలో ఉన్న పీ.ఎస్.ఈ ఎంట్రీలు వంద శాతం ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తయ్యేలా జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. జనవరి 25 న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి జిల్లాలో ఎన్నికల కమిషన్ చే జారీ చేసిన సాంగ్‌ను మైక్‌ల ద్వారా వినిపించాలని, అనంతరం అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు. 80 సంవత్సరాలు నిండిన ఓటర్లను, నూతన ఓటర్ లను సన్మానించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఎన్నికల కమి షన్ అందించే ఓటరుకు సంబంధించిన పాటను స్థానిక కేబుల్ చానెళ్లలో, సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని వివరించారు. ఈ సంవత్సరం ఓటరు దినోత్సవం యొక్క థీమ్ "నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ షుఁర్" దీని ప్రకారం ప్రతి ఒక్కరు ఎన్నికల సమయంలో ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించేలా అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీలలో సైతం ఓటరు దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఆధార్ లింకేజ్ అనుసంధానం ప్రశంసనీయంగా ఉన్నదని అన్నారు. అర్బన్ ప్రాంతంలో ప్రణాళిక రూపొందించుకొని ఆధార్ లింకేజ్ ఎక్కువగా చేయాలని అధికారులకు ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 35 వేల పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న 12 లక్షల పీ.ఎస్.ఈ ఎంట్రీలను బూత్ స్థాయి అధికారులు రాబోయే 15 రోజుల్లో 100 శాతం ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా ఎన్నికల అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే ఓటరుకు రెండు చోట్ల ఓటరు నమోదు ఉన్న 12 లక్షల కేసుల్లో దాదాపు 80 శాతం మేర ఫీల్డ్ వెరిఫికేషన్ చేసే సమయంలో సమస్యలు పరిష్కారమవుతుందని, ఫీల్డ్ వెరిఫికేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.జిల్లాలో నూతనంగా ఓటరు నమోదు చేసిన అభ్యర్థులకు ఓటరు కార్డులు పోస్టల్ శాఖ ద్వారా ఓటర్లకు చేరే విధంగా జిల్లా స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష మాట్లాడుతూ పీఎస్‌సీ వెరిఫి కేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఆధార్ లింకేజ్ దాదాపు పూర్తి అయిందని, రానున్న 15 రోజుల్లో బీఎల్ఓల వారీగా రూట్ మ్యాప్ తయారు చేసి మానిటర్ చేసి పురోగతి సాధించడం జరుగు తుందని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డీ.వేణుగోపాల్, ఆర్.డి. ఓ.పద్మావతి, తహసీల్దార్ రాజేందర్‌గౌడ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

పానగల్ : తండాలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్యానాయక్ కోరారు. శుక్రవారం పానగల్ సర్వసభ్య సమావేశంలో కొల్లాపూర్ శాసనసభ్యులకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. పోడు భూముల సమస్యలను వెంటనే హక్కు పత్రం ఇవ్వాలని అర్హత కలిగిన వారికి డబల్ బెడ్ రూమ్, పించన్, ఉపాధి హామీ పనులను కల్పించాలని, ఎస్టీ కార్పొరేషన్ రుణాలు, గిరిజన బంధు వర్తింపు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. తక్షణమే సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గిరిజనులకు హామీ ఇచ్చారు. పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రైతులతో మండల సర్వసభ్య సమావేశం ముందు ధర్నా నిర్వహిస్తామని ప్రకటన చేయడంతో పోలీసులు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడిని పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం పోలీసుల బందబస్తు మధ్య ఎమ్మెల్యేతో బాల్య నాయక్‌ను తండా నుంచి మూడు కిలోమీటర్ల దూరం పోలీసులు తీసుకువెళ్లి సమస్యలపై చర్చించారు. కలెక్టర్ , డీపీఓ ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచులు దేవ్‌సింగ్ రంగనాయక శాంతమ్మ సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న 'కంటివెలుగు'





నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు ఖానాపురంలో కంటివెలుగు కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికీ తిరిగి కంటి పరీక్షలు చేసుకొని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఓ వికలాంగుడు చేయూతనందించి కంటిపరీక్ష శిబిరానికి తీసుకురావడం జరిగింది. కార్యక్రమంలో కౌన్సిలర్ చెన్నయ్య , కమిషనర్ రమేష్ , గోపాల్, మహేందర్, రాజు, తేజ, ఆరోగ్య సూపర్వైజర్ సామ్రాజ్యలక్ష్మి,ఆశ కార్యకర్తలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సత్యహళ్లిలో 'కంటివెలుగు'

కొత్తకోట : కొత్తకోట మండలం సత్యహళ్లి గ్రామాలలో కంటివెలుగు కార్యక్రమాన్ని జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ ,సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డిలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించి కండ్ల అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, ఎంపీ టీసీ శేషిరెడ్డి, ఎంపీడీఓ శ్రీపాద, ఈవోఆర్డీ రవీందర్‌బాబు, కౌన్సిలర్అయ్యన్న,సెక్రటరీ, ప్రజాప్రతిని ధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగించుకోండి

వీపనగండ్ల : కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీనివాసులు అన్నారు.మండలంలోని గోవర్ధనగిరి జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో కంటివెలుగు కార్యక్రమాన్ని పురస్కరించుకొని డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారి డాక్టర్ వంశీకృష్ణ, ఎంపీడీవో కథలప్ప, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ కరుణ, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ



కొత్తకోట : బీఆర్ఎస్ మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు మజీద్‌ఖాన్ కుమారుడు ఇమ్రాన్ ఖాన్ (15) మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్‌తో పాటు జామే మసీదు అధ్యక్షులు అబ్దుల్లాసాబ్‌లు బాధితకుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజ మైనోద్దీన్, రామ్మోహన్‌రెడ్డి, కొండారెడ్డి, చింతలపల్లి రవీందర్‌రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, తహెసీన్ వహీద్ అలీ, కురుమూర్తి దేవస్థానం డైరెక్టర్ శంకర్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు చాంద్ పాషా, హెూటల్ అంజి, క్రషర్ మాధవ రెడ్డి, ఐటీఐ కార్యదర్శి ఎండీ మజీద్, బుల్లి తెర నటుడు నసీర్, 15వ వార్డు అధ్యక్షులు సాధిక్, జహీర్, ఇమ్రాన్ ఖాన్ లు ఉన్నారు. 13వ వార్డులో పెద్ద బాలకిష్టారెడ్డి మృతి చెందగా మాజీ జెడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్, ఆ వార్డు కౌన్సిలర్ రామ్మోహన్‌రెడ్డిలు కలిసి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



ఓపెన్ డిగ్రీ పరీక్షఫీజు చెల్లింపునకు గడువు పొడగింపు

నవతెలంగాణ -కందనూలు

అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో మొదటి, తృతీయ, ఐదో సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి పరీక్ష ఫీజు చెల్లింపునకు ఈ నెల 25 వరకు గడువు పొడగించినట్లు సమన్వయకర్త షేక్ ఖాజాబీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 11నుండి ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలు, ఫిబ్రవరి 20 నుంచి 3వ సెమిస్టర్ పరీక్షలు, ఫిబ్రవరి 27నుంచి 5వ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు గమనించి పరీక్షలకు సన్నద్ధంగా కావాలని తెలిపారు. వివరాలకు 7382929779 నంబర్‌కు సంప్రదించాలన్నారు.

విద్యార్థికి వినికిడి యంత్రం అందజేత..

నవ తెలంగాణ -వెల్దండ

మండల పరిధిలోని చోక్కన్నపల్లి గ్రామానికి చెందిన వినికిడి సమస్యతో బాధపడుతున్న పీజీ విద్యార్థి జగన్ ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 20 వేల విలువ చేసే వినికిడి యంత్రం అందజేశారు. తన సమస్యకు పరిష్కారం చూపిన ఆపద్బాంధవుడు రాఘవేందర్ రెడ్డి అని విద్యార్థి జగన్ కొనియాడారు. చేసిన సహాయాన్ని జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని ఎప్పటికి గుర్తుంచుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ పుల్లయ్య, శ్రీను, రమేష్, ఐక్యత సభ్యులు రమేష్ నాయక్, కొండల్ యాదవ్, రమేష్ గౌడ్, జగన్, చంద్ర శేఖర్ తదితరులు ఉన్నారు.



అభివృద్ధిపై మాట్లాడకుండా

అసత్య ఆరోపణలా

- పార్టీ మండల అధ్యక్షుడు ప్రదీప్, ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - తిమ్మాజీపేట

నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి చేసిన అభివృద్ధిపై మాట్లాడకుండా ఎమ్మెల్యే పై మాజీమంత్రి నాగం జనార్దన్ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం సరికాదని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో టీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం దళిత గిరిజన నాయకులతో కలిసి వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రిగా సీనియర్ నాయకులు నాగం జనార్దన్ రెడ్డి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేశారో ప్రజలకు వివరించాలని వారు డిమాండ్ చేశారు. 2014 తర్వాత ఎమ్మెల్యే గెలిచిన మర్రి జనార్దన్ రెడ్డి అనేక అభివృద్ధి పనులు చేపట్టారని అన్నారు. నిత్యం ప్రజలలో ఉండే ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అప్రతిష్ట పాలు చేసేందుకు మార్కండేయ ప్రాజెక్ట్ పేరుతో అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈనెల 22న బిజినపల్లి మండలంలో నిర్వహిస్తున్న దళిత, గిరిజన ఆత్మ గౌరవ సభతో ఏం ప్రయోజనం అని వారు ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఎక్కడ దళిత గిరిజనులకు అన్యాయం జరగలేదని కాంగ్రెస్ నాయకులు గుర్తుపెట్టుకోవాలన్నారు. అభివృద్ధిపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యేను లక్ష్యంగా చేసుకొని అనవసర ఆరోపణలు చేసినంత మాత్రాన ఒరిగేదేమీ లేదన్నారు. దళిత గిరిజనులు టిఆర్ఎస్ పార్టీకి అండగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించే దళిత గిరిజన ఆత్మగౌరవ సభకు దళిత గిరిజనులు ఎవరు వెళ్లడం లేదని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాందేవ్‌రెడ్డి, సీనియర్ నాయకులు స్వామి, డైరెక్టర్లుహుసేని, శ్రీరాములు, సర్పంచ్లుహర్యానాయక్, రవినాయక్ బాల్రాజ్, ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు కిల్లె మల్లయ్య నాయకులు అబ్బా సలి వెంకటయ్య,రమేష్ గోపాల్ జంగయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలను ప్రభుత్వమే ఆదుకోవాలి

- మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ గూట విజయ్



నవతెలంగాణ -తాడూరు

అనాథ పిల్లలను ప్రభుత్వమే ఆదుకోవాలని మహాజన సోషల్‌లిస్ట్ పార్టీ జిల్లా కన్వీనర్ గూటవిజయ్ అన్నారు. శుక్రవారం మండలంలోని అనాథ పిల్లలను కలిసి అనంతరం మాట్లాడుతూ.. అనాథ పిల్లల ఆలనపాలన చూసుకునే వారు లేక అనాథల కుంగిపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాలు క్రితం అనాథ పిల్లలబాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే చూసుకుంటుందని చెప్పిన కేసీఆర్ మాటమరిచి వారిని పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనాథపిల్లలను ఐదుశాతం రిజర్వేషన్ కల్పించాలని రెసిడెన్సియల్‌లో విద్యను అందించాలని, ఉచిత వైద్యం విద్య అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 31న హైదరాబాద్‌లో ఇందిరా పార్క్‌లో అనాథల పిల్లల మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సోషలిస్టు నాయకులు వెంకటస్వామి, కృష్ణయ్య, రాములు అనాథ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ



నవ తెలంగాణ- కందనూలు

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్, డైరీలను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు, విద్యాశాఖ కార్యాల య ఏసీ రాజశేఖర్‌రావు, ఇతర అధికారులు శుక్రవారం జిల్లా డీఈవో కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ విద్యారంగంలో ఉపాధ్యాయులు, సంఘాలు పోషించే పాత్ర కీలకమని అన్నారు. విద్యాభివృద్ధికి సంఘాలు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే వెంకటశైలం, ఎం రవీందర్‌లు మాట్లాడుతూ.. జిల్లాలో ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు పరదర్శకంగా జరిగేలా ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాను ప్రకటించాలని కోరారు.అర్హులైన ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసచారి కేజీబీవీ ప్రత్యేక అధికారులు సైదాబాను, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ- బిజినేపల్లి

బిజినేపల్లి మండలం గౌరారంలో రెండురోజుల క్రితం అనారోగ్యంతో చింతకాయల రాములమ్మ మృతిచెందారు. శుక్రవారం విషయం తెలుసుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగనమోని కిరణ్ పరామర్శించి రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాములమ్మ కుటుంబసభ్యులకు అన్నివిధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు శ్రీశైలంముదిరాజ్, ఇబ్రహీం, వజీర్,మహేష్, పరశురాములు గౌడ్, దశరథ నాయక్ పాల్గొన్నారు.



అభయ ప్రదాత.. అంజనీపుత్ర

- ఆంజనేయస్వామి ఆలయ చరిత్ర • నేటి నుండి అంజన్న జాతర ఉత్సవాలు • ఏర్పాట్లు పూర్తి ఈవో శ్రీనివాస్ రెడ్డి





నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న వారికి అభయప్రదాతగా.. కొలిచే వారి కోరికలు తీర్చే అభయాంజనేయుడిగా మండల పరిధిలోని ఊరుకొండపేటలో కొలువు తీరిన శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభమై ఈనెల 28 వరకు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. ప్రతి మంగళ, శనివారాలు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి భక్తిశ్రద్ధలతో అర్చనలు, అభిషేకాలు, పూజలు, సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహిస్తారని ఆలయ ఈవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

ఆంజనేయ స్వామి దేవాలయ చరిత్ర..

నిజాం నవాబు వద్ద పనిచేస్తున్న దానికి తెలంగాణ ప్రాంతానికి చెందిన వాస్తు శిల్ప కళాకారులైన బ్రహ్మారాయులు భోజరాయిలు, సింగరాయలు అను ఈ ముగ్గురు అన్నదమ్ములు అనేక భవనాలను నిర్మించారు. అందుకు నిజాం నవాబు ఊరుకొండపేట ఉత్తరాన ముగ్గురు అన్నదమ్ములకు 1500 ఎకరాల భూమి బహుమతిగా ఇవ్వగా వారు ఒక్కొక్కరు 500 ఎకరాల చొప్పున పంచుకొని తమ పేర్లమీదుగా గ్రామాలు నిర్మించుకున్నట్లు స్థలపురాణం చెబుతోంది. వాస్తు శాస్త్ర నిపుణుడైన పెద్దవాడు పశ్చిమ దిశలో బ్రహ్మారాయపల్లి, మధ్యముడు భోజరాయపల్లి, చిన్నవాడు తూర్పున సింగరాయపల్లిగా గ్రామాలు నిర్మించుకున్నారు. కాలక్రమేనా భోజరాయపల్లి తగుల పడిపోగా, ఆ ఊరికి ఉత్తరాన గట్టుపక్క ఇప్ప చెట్ల మధ్య భోజరాయలు గట్టు ఇప్పలపల్లిని నిర్మించగా, పాత ఊరు ప్రాంతాల అమ్మపల్లిగా వెలసింది. నేడు అది కనుమరుగు కాగా అక్కడ ఆంజనేయస్వామి దేవాలయం మాత్రమే గుర్తుగా మిగిలింది. దాని పక్కనే అమ్మపల్లి తండా వెలసింది. బ్రహ్మా రాయపల్లి కాలక్రమంలో నేడుబొమ్మ రాసిపల్లిగా పిలువబడుతోంది. నాటి సింగ రాయపల్లి నేడు వీరన్నపల్లిగా పిలుస్తున్నారు. గట్టు ఇప్పలపల్లి గ్రామస్తులు గ్రా మంలో పంచలింగాలు ఏర్పాటు చేశారు. భోజరాయలు ఆంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించి, విగ్రహాన్ని ఉరుకొండ పేట హనుమాన్ గుట్టకు పశ్చిమాన పిల్లిగుండ్లవైపు ఒక పెద్దవిగ్రహం మలచి తలేరు కట్టిన బండి పైన గట్టు ఇప్పలపల్లి కి తరలిస్తుండగా నేడు ఊరుకొండ పేట అంజనేయస్వామి దేవాలయం ఉన్న చోటికి రాగానే బండి ఇరుసు విరిగి పోవడంతో కొత్త బండిని పూజించి దానిపై విగ్రహాన్ని పెట్టి కింద ప్రయత్నించిన బండి కదలలేదు. ఆ రాత్రి ఊరుకొండ పేట బ్రాహ్మణుడికి అంజనేయ స్వామి కలలోకి వచ్చి తాను ఇక్కడే నిలుస్తానని చెప్పడంతో ఊరుకొండపేట గ్రామస్తులకు తెలపడంతో వారు శిలను అక్కడే ప్రతిష్ఠించి ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. నాటి నుండి ప్రతి ఏటా స్వామివారి బ్రహ్మోత్సవాలనువైభవంగా నిర్వహిస్తున్నట్లు పెద్దలు చెబుతున్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు..

శనివారం ఉదయం ఊరుకొండపేట బ్రహ్మ శే. చిరువెల్లి కృష్ణమూర్తి శర్మ అర్చకుల వారి గృహం నుంచి ఉత్సవ మూర్తిని పల్లకిలో మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా ఆలయ ప్రవేశం. ధ్వజారోహణ, స్వామివారికి పంచామృతాభిషేకం, నూతన వస్త్రధారణ వెండి అభరణాల అలంకారాలతో సహస్ర నామార్చన. శకటోత్సవం (బండ్లు తిరుగుట).

- **22న ఆదివారం ఉదయం పంచ సూక్తములతో పూజలు, స్వామివారికి రాత్రి గజ వాహన సేవ, భజనలు, ప్రదోశ పూజలు**
- **23న సోమవారం రాత్రి (తెల్లవారితే మంగళవారం) ప్రజలు, రథోత్సవం**
- **24న మంగళవారం స్వామివారికి మన్య సూక్తములతో అష్టోత్తర నామావళి, మంగళహారతి, మంత్రపుష్పం, రాత్రికి పల్లకి సేవ హరికథ కాలక్షేపం**
- **25న బుధవారం ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకం, అష్టోత్తర పూజలు, రాత్రి ఒంటివాహన సేవ.**
- **26న గురువారం స్వామివారికి అభిషేకములు, అర్చనలు రాత్రికి నెమలి వాహన సేవ, గ్రామ భజన మండలితో భజనలు జరుగును.**
- **27న శుక్రవారం స్వామివారికి అభిషేకములు అర్చనలు, మంగళహారతి, రాత్రికి పల్లకి సేవ.**
- **28న శనివారం స్వామివారికి పూజలు చక్రతీర్థస్నానం, అభిషేకం, అష్టోత్తర నామములు మంత్రపుష్పం, సాయంత్రం ఉత్సవ విగ్రహం దేవాలయం నుండి ఊరుకొండపేట బ్రహ్మశ్రీ కీ.శే. చిరువెల్లి కృష్ణమూర్తి శర్మ అర్చకుల వారి గృహమునకు మంగళహారతులు, వాయిద్యాలతో స్వామివారు చేరుటతో ఉత్సవాల ముగింపు జరుగును**

జాతర ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి..



శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవా లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పించాం. బ్రహ్మోత్సవాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

– దేవాలయ ఈవో, శ్రీనివాస్‌రెడ్డి

జెడ్పీచైర్‌పర్సన్‌కు ఆహ్వానం

ఊరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలంటూ ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి దేవాల కమిటీ సభ్యులతో కలిసి జెడ్పీచైర్‌పర్సన్ శాంతకుమారి రవీందర్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం ఆమెను శాలువాతో సత్కరించారు.



ఆత్మగౌరవ సభను జయప్రదం చేద్దాం

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య

నవ తెలంగాణ- కొల్లాపూర్

దళిత, గిరిజన ఆత్మగౌరవ సభను జయప్రదం చేసేందుకు నియోజక ప్రజలు తరలిరావాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయంలో దళితులకు గిరిజనులకు పెద్దపీట వేశామని, కానీ నేడు టీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు మోసం చేస్తుందన్నారు. గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించలేదని, బిజినేపల్లి ప్రాంతం మాఫియాను అడ్డుకునేందుకు ఆ ప్రాంతాన్ని పరిశీలించేందుకు వెళ్లిన కాంగ్రెస్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ నాగంజనార్దన్‌రెడ్డిపై దౌర్జన్యంగా అక్కడ ఉన్న టీఆర్ఎస్ లీడర్లు కాంగ్రెస్ నాయకులపై దాడులు చేపట్టారన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన నేటివరకు పట్టించుకోలేదని విమర్శించారు. దళిత ఆత్మగౌర సభను కేసీఆర్‌గుండెల్లో రైలు పరిగెత్తాలన్నా రు. దళిత గిరిజను లకు ఆత్మగౌరవం నిలబడాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ టీపీసీ సీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డితో పాటు ముఖ్య నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. 22న జర గబోయే దళిత గిరిజన ఆత్మగౌరవ సభను సీఎం కేసీఆర్‌కు బుద్ధి చెబుతా మన్నారు. ఈ సమా వేశంలో నగర్ కర్నూల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోడిదేలరాము, ఓబీసీసీఎల్ జిల్లా అధ్యక్షుడు రాముయాదవ్, పరుశురాం, రామచంద్రనాయుడు, శివానందం, పుట్టపాకకిరణ్, కాంతారావు, కురుమయ్య పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ- బిజినేపల్లి

కాంగ్రెస్ దేశవ్యాప్తంగా బడుగుల పక్షాన పోరాటం చేస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మార్కండేయ రిజర్వాయర్ స్థల పరిశీల నకు వెళ్లిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి నాగంజనార్దన్ రెడ్డి, దళితులపై టీఆర్ఎస్ గుండాల దాడికి నిరసనగా చేపట్టిన దళిత గిరిజన ఆత్మగౌ రవ సభను విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా దళిత గిరిజన కాంగ్రెస్ నాయకులపై టీఆర్ఎస్ గుండాల దాడికి నిరసనగా ఈ నెల 22న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దళిత గిరిజన ఆత్మగౌరవ సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూచుకుళ్ళ సుహాసన్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కూచుకుళ్ల సువహాసన్‌రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు కొడిదల రాము, ఉపసర్పంచ్ మిద్దెరాములు, వెలుగొండ పులిదండనగేష్, వెంకటేష్‌గౌడ్, పాషా, వాల్యానాయక్, సంజీవులు, రాజవర్ధన్‌రెడ్డి, బాలస్వామి పాల్గొన్నారు.

దేశ రాజకీయాలకు ప్రత్యామ్నాయం శక్తిగా బీఆర్ఎస్

- జిల్లా పరిషత్ వైస్ చైర్మన్



వెల్దండ: భారత దేశ రాజకీయాలలో భారతీయ రాష్ట సమితి కీలక పాత్ర పోషించనుందని, దేశ రాజకీయాలకు ప్రత్యామ్నాయం శక్తిగా బి ఆర్ ఎస్ పార్టీ మారనుందని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాసింగ్ అన్నారు. శుక్రవారం మండలంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బాలాజీ సింగ్ మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలో కాంగ్రెస్, బీజేపీ యేతర ప్రభుత్వం ఏర్పాటవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మొట్ట మొదటి సభఏర్పాటు, సభనిర్వహణ, సభకు వచ్చిన ప్రజలే నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తున్నారని, అలాగే దేశాన్ని అన్నిరంగాలను అభివృద్ధి పథంలో నడిపిస్తారని అయన తెలిపారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా ప్రభుత్వం తరుపున పేద ప్రజల అభివృద్ధికోసం కృషి చేస్తున్నామన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. రాబోయే శాసనసభ , పార్లమెంటు ఎన్నికలలో దేశంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాజ్యానాయక్, రామస్వామి, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు శంకర్ నాయక్, నాయకులు రమేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- ధరూరు

తెలంగాణ బీసీ ఉద్యోగ నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో గద్వాల జిల్లా బీసీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్ -2 విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ టీ. ప్రవీణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపా రు. జోగులాంబ, గద్వాల, వనపర్తి జిల్లాలకు చెందిన డిగ్రీ ఉత్తీర్ణులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అభ్యర్థులు ఈ నెల 20వ శుక్రవారం సాయంత్రం 5 గంటలలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారుల్లో వందమందిని ఎంపిక చేసి ఈ నెల 23 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభిస్తారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ. 5 లక్షలకు మించకూ డదాన్నారు.

కంటి వెలుగు కార్యక్రమానికి మంచి స్పందన

- మండల వైద్యాధికారి విజయకుమార్



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమానికి మంచి స్పందన వస్తుందని మండల వైద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో పెద్దకత్తపల్లి సెంటర్లో 243 మందికి, పెద్దకారపాములలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమానికి 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని, రెండు సెంటర్లో కలిపి 443 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా పెద్దకొత్తపల్లి లో 65 మందికి ఉచిత కంటి అద్దాలను, పెద్దకారపాములలో 55 మందికి ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు వైద్యాధికారి విజయకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి డాక్టర్ సాయి కంట సూపర్వైజర్ బాలాజీ సింగ్, ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మీ నరసింహ గౌడ్ , వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బీసీ కుల గణన వెంటనే చేపట్టాలి

- బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా కన్వీనర్



నవ తెలంగాణ- కందనూలు

జిల్లాకేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ముఖ్యనాయకుల సమావేశంలో శుక్రవారం బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా కన్వీనర్ డి అరవింద్‌చారి పాల్గొని మాట్లాడారు.. బీహార్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో బీసీకులగణన వెంటనే చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానంచేసి గాలికి వదిలేసిందని అన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని బీసీ కులగణన చేపట్టి ఒక మంచి చరిత్రకు నాంది పలికాడని అన్నారు. దీన్ని చూసికొందరు ఓరువనులేని హేతువాదులు సుప్రీంకోర్టులో కేసువేయడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దన్న యాదవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాళ్ల నిరంజన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఈ కేవైసీ చేయించుకోవాలి:ఏఈవో

నవ తెలంగాణ- ఊట్కూర్

ఈకేవైసీ చేయించుకోలేని రైతులు వెంటనే చేయించుకోవాలని వ్యవసాయశాఖ ఏఈవో కల్పన అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని ఎడవెల్లిలోని గ్రామ పంచాయతీ భవనం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గ్రామంలోని పీఎం కిసాన్ ఈ కేవైసీ చేయించుకోలేని రైతులు పేర్లను తమదృష్టికి తేవాలన్నారు. ఈ కేవైసీ చేయించుకోలేని రైతులకు 13వ విడత నుంచి డబ్బులు ఆగిపోతాయని, రైతులు గమనించి వెంటనే ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామరైతులు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికి కృషి

నవ తెలంగాణ -ఊట్కూర్

గ్రామంలో దశలవారీగా అభివృద్ధి పనులు చేస్తూ గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం తమ వంతు కృషిచేస్తున్న కొత్తపల్లి సర్పంచ్ శాంతమ్మ అన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లిలో డ్రైనేజ్‌పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. పాఠశాల నుంచి నర్సప్ప దేవాలయం వరకు నక్కరాజు ఇంటి నుంచి పోలమ్మ ఆలయం వరకు డ్రైనేజ్ పైప్‌లైన్ పనులు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌అంజమ్మ, పంచాయతీకార్యదర్శి సాయినాథ్ గ్రామవార్డు మెంబర్‌లు ముష్టిరాజు, చంద్రప్ప, రామాంజనేయులు, రాజమ్మతోపాటు నరసింహ, నాగప్ప, నర్సింహులు తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు

గ్రామాల్లో పోలింగ్ బూత్ పరిశీలన

నవతెలంగాణ -ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం నర్సందొడ్డి, ఖమ్మంపాడు, ఉప్పేరు, గూడెందొడ్డి, మాల్దొడ్డిగ్రామాల్లో పోలింగ్ బూత్‌పరిశీలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి వెళ్లి అక్కడే కార్యకర్తలకు, నాయకులకు దిశా నిదర్శనం చేశారు. ఈ కార్యక్రమం సీనియర్ మీర్జాపురం రామచంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కుర్వ కిష్టన్న, ఉప్పేరు సర్పంచ్ మాశమ్మ అంజిరెడ్డి, వసీం, సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ పార్వతమ్మ, సరళమ్మ లక్ష్మిరెడ్డి, కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ జంగిల్‌అప్ప పాల్గొన్నారు

ఖాళీ పోస్టులు వెంటనే భర్తీచేయాలి



నవతెలంగాణ -ధరూరు

కేజీబీవీలో నాన్‌టీచింగ్ వర్కర్స్‌కు సమాన పనికి సమాన వేతనం ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి అరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేజీబీవీల్లో నాన్‌టీచింగ్ వర్కర్స్‌జీతాలను బేసిక్‌లోకితెచ్చి వేతనాలను పెంచాలని, జిల్లావ్యాప్తంగా కేజీబీ వీలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల30న హైదరాబాద్‌లో స్టేట్‌ప్రాజెక్ట్ డైరెక్టర్‌కార్యాలయం ఎదుట ధర్నా చేయనున్నట్లు తెలిపారు. కేజీబీవీలో పనిచేస్తున్న వారందరికీ సీఎంకేసీఆర్ ప్రకటనను అనుగుణంగా రెగ్యూలర్ చేయాలని సమానపనికి సమానవేతనం ఇవ్వాలన్నారు. కేజీబీవీలలో పనిచేస్తున్న మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించా లన్నారు. వీక్లీఆఫ్‌లు కచ్చితంగా అమలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేజీబీవీలలో పనిచేస్తున్న మృతిచెందిన కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఐఎఫ్టీయూ జిల్లా కో-శాధికారి జమిచేడ్‌కార్తీక్, ఐఎఫ్టీయూ ప్రధాన కార్యదర్శి కృష్ణ, వెంకటేష్, నర్సింహులు, పరుశరామ్ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ- మరికల్

రాత్రివేళలో పీడీఎస్ బియ్యం తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలోని శుక్రవారం చోటుచేసుకున్నది. సివిల్ సప్లై డ్యూటీ కలప వివరాల ప్రకారం.. మండలానికి చెందిన భాస్కర్‌రెడ్డి పీడీఎస్‌బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న నేపథ్యంలో పక్కసమాచారం మేరకు మాధవరం నుంచి మరికల్‌కు వస్తున్న క్రమంలో ఆటోలో 6 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకుని మరికల్‌చౌకధర దుకా ణానికి తరలించారు. మరికల్‌లోని భాస్కర్ రెడ్డి ఇంట్లో దాచిన 23క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న ట్లు తెలిపారు. భాస్కర్‌రెడ్డి, ఆటో డ్రైవర్‌పై కేసునమోదుచేసినట్లు తెలిపారు.



కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



ఉండవల్లిలో..



నర్వలో..

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ- ఇటిక్యాల

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం మండలంలోని పంచాయతీ కార్యాలయం, వల్లూరులో ఏర్పాటుచేసిన రెండోవిడత కంటివెలుగు కార్యక్రమాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటి వరకు కంటి వెలుగు కార్యక్రమం కింద ఎంత మందికి కంటి స్క్రీనింగ్ పరీక్షలు చేసి అద్దాలను పంపిణీ చేశారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆశావర్కర్లు ప్రతి ఇంటింటికీ తిరిగి ప్రజలందరికీ కంటివెలుగుపై అవగాహనకల్పించి శిబిరానికి తీసుకురావాలన్నారు. ప్రజల యొక్క నమోదుచేసి వారికి అవసరమైన మందులు పంపిణీ చేయాలన్నారు. కంటివెలుగు శిబిరం వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి సేవలు అందించాలని సూచించారు. అలాగే గ్రామ అభివృద్ధికి, అవెన్యూ ప్లాంటేషన్‌పై దృష్టిపెట్టాలని ఎంపీడీవో రాఘవను ఆదేశించారు. అనంతరం కొండేరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు -మనబడిలో భాగంగా పాఠశాల భవనాల మరమ్మతుపనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఫ్లోరింగ్, టాయిలెట్స్, కిచెన్‌షెడ్ కలరింగ్ వాటి నన్నింటినీ పరిశీలించి కలరింగ్, టైల్స్ పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. అలాగే మూడు అంగన్వాడీ సెంటర్ లను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం ఎక్కువగా ఉండేటట్లు చూసుకోవాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. అనంతరం విద్యార్థుల హాజరు పట్టిక, మధ్యాహ్నభోజనం, విద్యార్థుల వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యధికారి డాక్టర్ శశికళ, సర్పంచ్ సరోజమ్మ, కొండేరు సర్పంచ్‌వీరన్న, వల్లూరు సర్పంచ్ ఏసన్న, ఎంపీటీసీ వెంకటేశ్వరమ్మ, తాసిల్దార్ సుబ్రహ్మణ్యం, విద్యాధికారిరాజు, పంచాయతీరాజ్ ఏఈపాండురంగారావు, స్పెషల్‌ఆఫీసర్ మారుతినందన్, వైద్యులు నందిని, మహేష్ పాల్గొన్నారు.

నర్వ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి ప్రారంభించిన కంటి వెలుగు శిబిరాల వద్ద మౌలిక వసతులు కల్పించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిబిరాల వద్ద ప్రజలకు కూర్చోవడానికి టెంట్లు, తాగటానికి మంచినీటి సౌకర్యము, టాయిలెట్లు తదితర ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటి పరీక్షలకు వచ్చిన వారి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేసి తర్వాత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను, అద్దాలను ఇవ్వాలన్నారు. కంటి శిబిరాల వద్ద చేసిన ఏర్పాట్లను సిబ్బంది పనితీరును పరిశీలించారు.శిబిరాల వద్ద ఏమన్నా ఇబ్బందులు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాంమనోహర్ రావు, వైద్యాధికారిణి కృష్ణప్రియ, కంటి డాక్టర్ వెంకటేష్, సూపర్వైజర్ స్వరూప్‌సింగ్, రవి ఆప్తాల్మిక్ తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం రెండో రోజూ కలెక్టర్ వల్లూరు క్రాంతి సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. శుక్రవారం మానవపాడు, ఉండవెల్లి మండల పరిధిలోని గోకులపాడు, చిన్నఅందాలపాటు గ్రామాల్లో జరిగే కంటివెలుగ కార్యక్రమాన్ని సందర్శించారు. మనఊరు మనబడి కార్యక్రమంలో అమరవాయిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామీణ క్రీడా ప్రాంగణం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయొద్దని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు సౌకర్యంగా ఉండేటట్లు పాఠశాల ఏర్పాటుకావాలని క్రీడా ప్రాంగణం ప్రత్యేక స్థలంలో ఏర్పాటుచేయాలన్నారు. అనంతరం మండలంలోని చిన్నఅందాల పాడులో కంటి వెలుగు నిర్వాహణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అదేవిధంగా సుర వరం వంశానికి ప్రత్యేకత ఉన్నదని ఆ కుటుంబం సమాజసేవకే అంకితమైనట్లు కలెక్టర్ అన్నారు. శుక్రవారం కంచిపాడులో సెంట్రల్ డెవలప్మెంట ప్రోగ్రాం ద్వారా చేపట్టిన వివిధ కార్యక్రమాలకు ఆమె అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ. సురవరం విజ్ఞాన కేంద్రం ద్వారా ఉపాధి అవకాశాలు పొందేందుకు ప్రత్యేక శిక్షణ కంప్యూటర్ అవగాహన చేపట్టడం అభినందనీయ మని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోట్లఅశోక్‌రెడ్డి, డీపీఆర్‌వో చెన్నమ్మ, ఎంపీడీవో రమణారావు, వైద్యసిబ్బంది ఆయా పాఠశాలలోని ప్రధానో పాధ్యాయు లు, ఉపాధ్యాయులు, సీపీఐ జాతీయ నాయకులు సూరారం సుధాకర్‌రెడ్డి, సూరా రం లక్ష్మీ సూరారం కపిల్‌కుమార్‌రెడ్డి, తాసిల్దార్ వీరభద్రప్ప, ఎంపీడీ అంజిరెడ్డి, అధికారి పద్మాతమ్మ స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఊట్కూర్: రీడింగ్ అబద్దాలు వెంటనే ఇవ్వాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ఇటీవ ల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగులో భాగంగా శుక్రవారం పులిమామిడిలో ఏర్పాటుచేసినకంటివెలుగు కార్యక్రమాన్ని కలెక్టర్ కోయ శ్రీహర్ష తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రీడింగ్ అద్దాలను వెంటనే ఇవ్వాలని డాక్టర్‌లకు సూచించారు. 18 సవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ కంటి వైద్యపరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాంమనోహర్‌రావు, డీపీవో మురళి, ఎంపీడీవో కాళ్లప్ప, సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుమారెడ్డి, పులిమామిడి సర్పంచ్ సూరయ్యగౌడ్, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మరికల్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండోవిడత కంటి వెలుగును శుక్రవారం వర్కెలపంచాయతీ ఆవరణలో కంటి వెలుగు కార్యక్రమాన్ని కలెక్టర్ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని మండలంలో పీహెచ్‌సీలో ఏర్పాటుచేసిన శిబిరాలను తనిఖీ సందర్భంగా రీడింగ్ అద్దాలను వెంటనే ఇవ్వాలని డాక్టర్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాంమనోహర్‌రావు, తాసిల్దార్ రామకోటి, మండలాల ప్రత్యేక అధికారులు డాక్టర్లు, అరవింద్, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..

లిఫ్ట్ కింద ఆయకట్టు రైతులకు సాగునీరు అందివ్వాలి

- ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్



నవతెలంగాణ- అలంపూర్

లిఫ్ట్ కింది ఆకట్టు రైతులకు ఆర్డీఎస్ ద్వారా సాగునీరు అందివ్వాలని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సంపత్ కుమార్ అలంపూర్, బుక్కాపురం, ఉట్యూరు లిఫ్టులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మినుములు, పత్తి, మిరప, మొక్కజొన్న పంటలను సాగు చేశారని, లిఫ్టులను మరమ్మత్తు చేయక పోవడంతో, ఉట్కూర్ లిఫ్టు పైప్ లైనింగ్ పనులు పూర్తి కాకపోవడంతో పంటలకు సాగు నీరు అందడం లేదని, దాదాపు 15వేల ఎకరాల పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. ఆర్డీఎస్ చివరి ఆయకట్టు వరకు నీళ్ల విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మండల అధ్యక్షులు అడ్డాకుల రాము, ఆసిఫ్ ఖాన్, బుక్కాపురం లక్ష్మీదారెడ్డి, నవీన్ రెడ్డి, కోనేరు గోపాల్, లింగనవాయి తిప్పన యాదవ్, అలంపూర్ ఎల్లన్న, రామకృష్ణ నరసింహ, బుచ్చన్న పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని సాకలి ఐలమ్మ విగ్రహం వద్ద శుక్రవారం రజక వృత్తిదారుల సంఘం నాయకులు 2023 క్యాలెండర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు శాలిస్వర్, పెద్దకొత్తపల్లి మండల ఉపాధ్యక్షుడు ఇంద్రకంటి బాలస్వామి, సాతాపూర్ గ్రామ అధ్యక్షులు చారకొండ ఈశ్వర్ ,ఇంద్రకంటి బాలస్వామి పాల్గొన్నారు.

అక్రమ వెంచర్‌పై ప్రశ్నిస్తే దాడులా..?

- స్టేట్ అధికారులు పోలీసుల ముందే దాడులు
- చోద్యం చూస్తున్న పోలీసులు

నవతెలంగాణ - ఊరుకొండ

గత కొంతకాలంగా మండల కేంద్రంలో ప్రధాన రోడ్లను ఆక్రమించి వివిధ ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించి అక్రమాలతో వేంచర్ ఏర్పాటు చేసారు అని ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యతగా వాటినీ కాపాడాలి అనీ పోరాటం చేస్తున్నా నర్సంపల్లి సర్పంచ్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు వాగుల్ నిరంజన్ గౌడ్‌పై, మండల బీజేపీ నాయకులపై ముచర్ల జనార్దన్ రెడ్డి అనుచరులు, బీఆర్ఎస్ నాయకులు.. స్టేట్ అధికారులు, పోలీసుల ముందే దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని వివిధ మండలాల, జిల్లాల బీజేపీ నేతలు ప్రశ్నించారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ జరుగు తున్న పోలీస్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా చోద్యం చూస్తున్నారని వారు ఆరోపించారు. గురువారం అక్రమ వెంచర్ ఏర్పాటు చేశారని జిల్లా మరియు స్టేట్‌అధికారులకు ఇచ్చిన ఫిర్యాదుమేరకు మం డల కేంద్రానికి సర్వే విచారణ చేపట్టేందుకు వచ్చిన అధికారుల ముందు, పోలీస్ అధికా రుల ముందే ఎదురు దాడి చేసి తీవ్రంగా గాయపరచడం సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉందని మండిపడ్డారు. గత కొంతకాలంగా అక్రమలాను కాపాడుకోవాలని పోరా డుతున్న బీజేపీ నాయకులను టార్గెట్ చేసుకొని ఇవాళ అధికారుల ద్వారా పిలిపించుకొని ముందే అనుకున్నా పతకం ప్రకారంగా నర్సంపల్లి సర్పంచ్ మరియు నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నిరంజన్ గౌడ్‌ను బీఆర్ఎస్ నాయకులు చుట్టూ ముట్టి దాడి చెయ్యడం హేయమైన చర్య అని వారు వాపోతున్నారు. ఈ సంఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసిన అనంతరం కల్వకుర్తి జడ్చర్ల ప్రధాన రహదారిపై గంట పాటు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ.. లీగల్‌గా ఎదుర్కొలేకే ఇలాంటి చర్యలకు దిగుతు అసహ నానికి గురవుతున్నారని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడడమే కాకుండా రౌడీయిజాన్ని ప్రదర్శించి మండలాన్ని శాంతిభద్రతలకు భంగం కలిగేలా చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు. స్థానిక ఎస్సై ధర్నా వద్దకు చేరు కొని వారిపై చర్యలు తీసుకుం టామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. బీజేపీ, బీఆర్ఎస్ వర్గాల మధ్య జరిగిన ఘర్షణపై అందిన ఫిర్యాదుల మేరకు పూర్తిస్థాయిలో విచారణ చేసి కేసులు నమోదు చేస్తామని ఎస్సై లక్ష్మణ్ తెలిపారు.



రూ. 50 లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ- ధరూరు

జిల్లా కేంద్రంలోని జములమ్మ అమ్మవారి దేవస్థానం ప్రధాన రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం రూ. 50 లక్షలవ్యయంతో ఎమ్మెల్యే బండ్లకృష్ణ మెహన్ రెడ్డి చేతులమీదుగా భూమిపూజచేసి పనులను ప్రారంభించారు. ముం దుగా ఆలయకమిటీ చైర్మన్, వేదబ్రాహ్మణులు ఎమ్మెల్యే, చైర్మన్‌కి పూర్ణకుభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీ జములమ్మ అమ్మవారి దేవస్థానంలో త్వరలో జరగబోయే బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహించాలని ఆలయకమిటీ, అధికారులను ఆదేశించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని సూచించారు. అదేవిధంగా అష్టాదశవిగ్రహప్రతిష్టత్వరలోనే చేసేవిధంగా కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, వైస్‌చైర్మన్ బాబర్, ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, కౌన్సిలర్‌నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు, కృష్ణ, నరహరి గౌడ్, శ్యామ్‌రెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్స్ జానకిరాములు, శంకర్, సుందరరాజు, యాదవ్, ఈవో కవిత తదితరులు పాల్గొన్నారు.

దళితులకు అన్ని విధాల అండగా టీఆర్ఎస్ ప్రభుత్వం

నవతెలంగాణ- బిజినేపల్లి

రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం అన్ని విధాల అండగా ఉందని ఉమ్మడి జిల్లా ఈసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి అన్నారు. మండలంలో శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు.. 30 ఏళ్ల ఎమ్మెల్యేగా మంత్రిగా పదవులు అనుభవించిన నాగం జనార్దన్ రెడ్డికి ఏనాడూ దళితులపై ప్రేమ లేరు కానీ అధికార దాహంతో దళితులపై కపట ప్రేమ ప్రదర్శిస్తున్నాడని ఎద్దేవా చేశారు. నిజంగా దళితులపై ప్రేమ ఉంటే ఎన్నో మంత్రి పదవులు అనుభవించిన నాగం జనార్దన్ రెడ్డి వారి అభివృద్ధి కోసం ఎందుకు కృషి చేయలేదని ప్రశ్నించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలను అమలు చేస్తుంటే ఓర్వలేకనే అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నారన్నారు. రాజకీయ నిరుద్యోగులు తప్పుడు ప్రచారంతో లబ్ధి పొదేందుకు గ్రామాలకు వస్తారని వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగనమోనికిరణ్, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ నాయనోళ్ళ బాలరాజు గౌడ్, ఎంపిటిసిల సంఘం జిల్లా కన్వీనర్ మంగివిజయ్, మండల రైతు సమితి అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పులేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవ తెలంగాణ -గట్టు

మండల కేంద్రంలోని గట్టు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర సమాచారం మేరకు ఇసుక ట్రాక్టర్లు శుక్రవారం తెల్లవారుజామున గట్టు ఎస్సై పవన్ కుమార్ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకున్నారు.. ఎస్సై కథనం ప్రకారం చాగదోన గ్రామనికి చెందిన గుండ్ల చిన్న వెంకటేష్ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం మేరకు పట్టుకున్నట్లు పైన తెలియజేశారు. ట్రాక్టర్ ను సిజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

అజ్మీర్ షరీఫ్ దర్గాకు తరలిన భక్తులు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రపంచ ప్రసిద్ధి రాజస్తాన్ లోని ఆజ్మీర్ షరీఫ్ దర్గాలో ప్రారంభమైన 811వ ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనడానికి జిల్లా కేంద్రం నుంచి ముస్లింలు శుక్రవారం తరలివెళ్లారు. జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ నుంచి మహబూబ్ నగర్ చెందిన 50 మంది భక్తులు రైలులో బయలుదేరారు. ఈ సందర్భంగా ముస్లిం ప్రముఖులు హాఫిజ్ ఉస్మాన్ ఖాద్రీ, మకబూల్ తదితరులు ఉర్సుకు వెళుతున్న వారిని పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో మౌలానా గియాజ్ పాషా హాకం షర్ఫీ, వారిస్ పాషా, ఇబ్రాహీం షర్ఫీ, మెయిన్ ఖాద్రీ, కరీం షర్ఫీ, ఆతీఖ్, యూసుఫ్, సయ్యద్ మొయిజుద్దీన్, హాఫిజ్ ఇలియాజ్, షాకీర్, అబ్దుల్ జబ్బార్, అబ్దుల్ నయీం తదితరులు పాల్గొన్నారు.

సిఎల్ఆర్ టోర్నమెంట్ ప్రారంభం

జడ్చర్ల టౌన్ : కావేరమ్మ పేట జిల్లా పరిషత్ పాఠశాలలో మదర్ తెరిసా యువజన సంఘం ఆధ్వర్యంలో సిఎల్ ఆర్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ తెరిసా యువజన సంఘం అధ్యక్షులు జయరాజ్ మాట్లాడుతూ ఫిబ్రవరి 3న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా విద్యార్థులకు సిఎల్ఆర్ టోర్నమెంట్ నిర్వహించామని వై జయరాజ్ లక్ష్మారెడ్డి గారికి వీరాభిమాని లక్ష్మారెడ్డి గారి పేరు మీద ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. టోర్నమెంట్లో గెలుపొందిన విద్యార్థి, విద్యార్థినులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదినం రోజున బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోట్గల్ యాదయ్య, ,మున్సిపాల్ ఛైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్, వైస్ చైర్మన్ సారిక రామ్మోహన్, పిఎల్ఆర్ సేవా సమితి అధ్యక్షుడు పర్వత్ రెడ్డి,వార్డు కౌన్సిలర్ కుమ్మరి రాజు ,కౌన్సిలర్స్, శశి కిరణ్ ,చైతన్య చౌహాన్, ,జ్యోతి కృష్ణా రెడ్డి ,,బుక్క మహేష్ , మూడ డైరెక్టర్ వై జీ ప్రీతమ్ ,సింగిల్ విండో చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్ పాల్గొన్నారు.

' మోడీ పాలనలో ప్రమాదంలో ప్రజాస్వామిక వ్యవస్థ '

నవతెలంగాణ -మహబూబ్ నగర్

కేంద్రంలోని నరేంద్ర మోడీ పాలనలో దేశ ప్రజాస్వామిక వ్యవస్థ ప్రమాద గంటికలు లెక్కిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల్ నరసింహ తీవ్రంగా ఆరోపించారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సురేష్,బి.కృష్ణ యాదవ్, ఆల్వాల్ రెడ్డి. డి.రాము, బి.ఆర్.విల్సన్, గోవర్ధన్, చాంద్ పాషా, శంకర్ నాయక్, సంతోష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సి.రాజు తదితరులు పాల్గొన్నారు.

' ఓటమి భయంతోనే టీఆర్ఎస్‌ను..బీఆర్ఎస్ గా మార్చారు '

మహబూబ్ నగర్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు టీఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ గా మార్చారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాలమూరు జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వీర బ్రహ్మాచారి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడకుల బాలరాజు పద్మజా రెడ్డి జిల్లా ఇంచార్జి భరత్ గౌడ్ పాలమూరు పార్లమెంటు ఇంచార్జ్ చంద్రశేఖర్ .రాష్ట్ర నాయకులు పాలమూరు పార్లమెంట్ కన్వీనర్ డోకూరు పవన్ కుమార్ రెడ్డి .ఎగ్గని. నరసింహులు. జిల్లా ఉపాధ్యక్షులు సత్యం క్రిస్టి యానాయక్, కృష్ణ వర్ధన్ రెడ్డి. శ్రీనివాస్ గౌడ్. గట్టు మల్లేష్. తదితరులు పాల్గొన్నారు

మన ఊరు మన -బడి పేరుతో ఇసుక దందా

నవతెలంగాణ- ధన్వాడ

ప్రభుత్వ సంపదను అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొల్లగొడుతున్నారని టీపీసీసీ నియోజకవర్గ ఇంచార్జ్ బొడిగెలి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ధన్వాడ తహశీల్దార్ కార్యాలయం ముందు విలేకరులతో మాట్లాడుతూ గోటూర్ గ్రామ వాగు నుండి ఇసుక అక్రమ రవాణాకు ప్రభుత్వ రెవెన్యూ,పోలీసు యంత్రాంగం పార్టీ గా సహకరిస్తున్నారని మండిపడ్డారు. మన ఊరు మన బడి పేరుతో అధికార పార్టీ నాయకులు తప్పుడు అనుమతులతో ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ సంపదను కొల్లగొడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారనీ ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి వెంకటేష్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు కావాలి రవి యాదవ్,మైనార్టీ కన్వీనర్ సయ్యద్ మహమూద్,టీపీసీసీ నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

పేద ప్రజల సీఎం సహాయనిధి గొప్ప వరం

నవతెలంగాణ -ధరూరు

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల టౌన్‌లో వివిధ వార్డ్ సంబంధించిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బియస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్, మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, కృష్ణ, నరహరి గౌడ్ మహేష్ , గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు గద్వాల టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల లో చెడ్డిగ్యాంగ్ హల్చల్

జడ్చర్ల : జడ్చర్ల పట్టణంలో గురువారం అర్ధరాత్రి చెడ్డి గ్యాంగ్ లీడర్ చేసిన సంఘటన సీసీ కెమెరాలు రికార్డు అయింది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.... పట్టణంలోని సత్యనారాయణ స్వామి ఆలయ సమీపంలో నూతనంగా నిర్మించిన అపార్ట్మెంట్లలో దాదాపు 20 కి పైగా పోర్షన్లు ఉండగా అందులో ఐదు కుటుంబాల నివసిస్తున్నాయి. మిగతా అపార్ట్మెంట్ ఇంటి తాళాలు ఉండడంతో అర్ధరాత్రి



దాటిన తర్వాత ఐదు మంది చెడ్డి గ్యాంగ్ వేసుకున్న గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు వేసిన ఇళ్లలో చొరబడి చూడగా ఇండ్లు ఖాళీ ఉండటంతో అటు నుంచి వెళ్ళిపోయారు. ఉదయం తాళాలు విరిగి ఉండడంతో అనుమానం వచ్చిన అపార్ట్మెంట్ వాసులు సీసీ కెమెరాలు పరిశీలించగా చెడ్డి గ్యాంగ్ బాగోతం బయట పడిందన్నారు.

చోరీ జరగలేదు : సిఐ రమేష్ బాబు

గురువారం రాత్రి చెడ్డి గ్యాంగ్ వచ్చినట్టు తెలిసింది కానీ ఎక్కడ దొంగతనం మాత్రం జరగలేదు. అర్ధరాత్రి దొంగలున్నారు జాగ్రత్త అని ఆటోలో సైరన్ వేయగా కొందరు పరారు అయినట్టు తెలిసింది. కేసు నమోదు చేసుకొని విచారణ విచారణ చేస్తున్నాం. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి విలువైన వస్తువులను ఇంట్లో ఉంచుకోరాదు. దూర ప్రయాణాలు చేస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

ప్రభుత్వ కార్యాలయం ఆవరణ నుంచి చేపల మార్కెట్ తొలగించండి

బాలానగర్ : ప్రతి శుక్రవారం జరిగే వారాంతపు సంత ప్రభుత్వ కార్యాల యాల ఆవరణ నుంచి తొలగించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది రమణారెడ్డి అన్నారు .చేపల మార్కెట్ ఇక్కడ ఉన్నందు వలన దుర్వాసనతో కార్యాలయాలకు వచ్చే ప్రజల సైతం దూరపాంతరం వెళ్లే ప్రయాణికుల ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. వారాంతపు సంత శుక్రవారం



బాలానగర్ మండల కేంద్రానికి పరిసర ప్రాంతాల నుంచి గద్వాల. జూరాల ప్రాజెక్టు కోయిల్ సాగర్ డిండి హైదరాబాద్ పలు ప్రాంతాల నుండి విక్రయిస్తుంటారు. అయితే ఇక్కడ పరిశ్రమంలో పనిచేసే కార్మికులు మాంసం చికెన్ ఎక్కువ ధరలు పెట్టి కొనలేని పరిస్థితిలో ఉన్న ప్రయాణి కులు చేపలకు వారం వారం ఎక్కువ సంఖ్యలో వచ్చి చేపలను విక్రయిస్తు న్నారని ప్రభుత్వ కార్యాల ఆరాల నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యా యాలకు వచ్చే ప్రజలు వారాంతపు వెదజల్లు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని ఆయన అన్నారు.

'సంచార జాతుల సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి '

మహబూబ్ నగర్ : జిల్లాలో విముక్తి జాతులు సంచార జాతులు సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని విముక్తి జాతులు సంచార జాతుల కేంద్ర సంక్షేమ బోర్డు దక్షిణ భారతదేశ సభ్యులు తురక నరసింహ అన్నారు. శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు, ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు తో కలిసి జిల్లా అధికారులతో విముక్త జాతులు, సంచార జాతుల సంక్షేమంపై జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు మహబూబ్ నగర్ జిల్లాలో విముక్త జాతులు,సంచార జాతుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలపై వివరించారు. జిల్లా ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు శాంతిభద్రతల పై వివరించారు. అంతకు ముందు కేంద్ర విముక్త జాతులు, సంచార జాతుల సంక్షేమ బోర్డు సభ్యులు టి. నరసింహ కు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు ,జిల్లా ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామరావు లు పుష్పగుచ్ఛం తో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సమావేశానికి అదనపు ఎస్ పి. రాములు, సంబంధిత జిల్లా అధికారులు, హాజరయ్యారు.

హాస్పిటల్ డాక్టర్లు , సిబ్బంది నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి

- డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సి. వంశీకృష్ణ

అచ్చంపేట రూరల్ : స్థానికంగా ఉన్నటువంటి డాక్టర్ల పూర్తి నిర్లక్ష్యం వల్లనే మరో వ్యక్తి మృతి చెందారని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి. వంశీకృష్ణ ఆరోపించారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీకి చెందిన ఎస్ కే శేషావలి ఉదయం అస్వస్థకు గురై స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లగా ఆసుపత్రిలో ఉన్నటువంటి వైద్య సిబ్బంది, డాక్టర్, నర్సులు సకాలంలో చికిత్స అందించకపోవడంతో మృతి శేషావలి మృతి చెందారు. విషయం తెలుసుకున్న డాక్టర్ వంశీకృష్ణ మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు గారు హాస్పిటల్ కి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి అక్కడ ఉన్నటువంటి వైద్య సదుపాయాలను రోగులకు అందిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ షాషావలి మృతికి కారణం స్థానికంగా ఉన్నటువంటి డాక్టర్లు పూర్తి నిర్లక్ష్యం వల్లనే మృతి చెందడం జరిగిందని అన్నారు. వైద్య విధాన పరిషత్ ఏర్పాటై ఒక సంవత్సరం కావస్తున్న ఈ అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సరైనటువంటి అన్ని విభాగాలకు చెందిన డాక్టర్లు మరియు పారామెడికల్ సిబ్బం, అన్ని రకాల మందులు ఇప్పటివరకు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో లేవు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకెంత మంది ప్రజలు చనిపోవాలని స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజును ఉద్దేశించి ప్రశ్నించారు. ఈ బంగారు తెలంగాణలో నల్లమల ప్రాంతంలో వైద్య పరంగా చాలామంది ప్రజలు ఇబ్బందులు పడుతూ సుదూర ప్రాంతాలకు వైద్యం కోసం వెళ్లవలసిన దుర్భర పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గౌరీ శంకర్, నర్సయ్య యాదవ్ ,మాజీ ఎంపీపీ రామనాథం, వెంకట్ రెడ్డి,అంతటి మల్లేష్, యుగేందర్ గౌడ్, రాజ గోపాల్,భారత్ కుమార్, గణేష్ ,ముత్యాలు,పవన్, అజయ్, దశరథ్,శివ, వినోద్, నారసింహ తదితరులు పాల్గొన్నారు

'ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలి '

నవతెలంగాణ- మరికల్

ఇథనాల్ కంపెనీని రద్దు చేసే వరకు పోరాడతామని ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు అన్నారు. మరికల్ మండల కేంద్రంలో రైతు బజార్ ఆవరణ యందు శుక్రవారం ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి , పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షులు రాఘవాచారి మాట్లాడుతూ, ఇథనాల్ కంపెనీ ఏర్పాటు చేస్తే సాగుభూములు బీళ్లు గా మారుతాయన్నారు . ఇతనాల్ తయారీకి కోయిల్ సాగర్ నీటిని వాడుకోవడం ద్వారా సాగు విస్తీర్ణం తగ్గుతుందని, తద్వారా రైతులు నష్టపోతారన్నారు. వాతావరణం, భూగర్భ జలాలు కలుషితమవుతాయని అన్నారు.

అధికారులు, పాలకులు కంపెనీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోవ్యవసాయ కార్మిక కార్యదర్శి గోపాల్ , రిటైర్డ్ టీచర్ వెంకట్ రాములు ,సుదర్శన్ రావు, నారాయన్ టీపీసీసీ నారాయణపేట జిల్లా ఇంచార్జ్ భోదిగల శ్రీనివాసులు, మరికల్ భూసంరక్షణ కమిటీ అధ్యక్షులు రాజ మల్లేష్, జి సుదర్శన్, బి మల్లేష్, అజ్జకొల్లి సాయప్ప, రవికుమార్, అఖిలపక్ష ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నాయకులు కాంగ్రెస్ పీసీసీ సభ్యుడు జి మధుసూదన్ రెడ్డి. నారాయణపేట డిసిసి అధ్యక్షుడు వాటి శ్రీహరి. మాజీ శాసనసభ్యుడు వీరారెడ్డి తనయుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి. బి ఎస్ పి బొద్దిగెల శ్రీనివాస్. ఏఐటిసి జిల్లా అధ్యక్షుడు కొండయ్య .జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేష్ చిత్తలూరు వ్యతిరేక పోరాట కమిటీ మురళి ,మణి వర్ధన్ రెడ్డి వివిధ గ్రామాల రైతులు ప్రజా సంఘ నాయకులు ఎగ్లాస్పూర్ చిత్తనూర్ గ్రామాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కంటి వెలుగు పరిశీలన

నవతెలంగాణ -పెంట్ల వెల్లి

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలిక లో రెండోవ రోజు కంటి వెలుగు కార్యక్రమన్నీ ఎంపీడీఓ రామయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది, ప్రభుత్వ అధికారులందరు చొరవ చూపాలని ప్రజల దగ్గరకు వెళ్లి కంటి సమస్యలు ఎదుర్కొంటున్న వారిని కంటి వెలుగు కార్యక్రమం దగ్గరకు తీసుకొంచి చూయించాలన్నారు.ఈ కార్యక్ర మంలో వేద్యుడు వినోద్ కుమార్, సూపర్ వైజర్ రమేష్, ఆటో రిఫ్రాక్టర్ ఆంజనేయులు, ఏఎన్ఎం సౌమ్య, సుమిత్ర, ఆశా కార్యకర్తలు శివలీల, మమత, భీమమ్మ ,పద్మమ్మ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ సిబ్బందిపై

కలెక్టర్ కు ఫిర్యాదు

ఊట్కూర్ : ఈజీఎస్ సిబ్బంది తమ గ్రామంలో పనులు సక్రమంగా కల్పించడం లేదని నర్సరీ టి కేపీ పేమెంట్ ఇంతవరకు పూర్తి స్థాయిలో కావటం లేదని పేర్కొంటూ మండల పరిధిలోని తిప్రస్ పల్లి గ్రామ సర్పంచ్ సుమంగళ కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని శుక్రవారం తెలిపారు పనుల విషయంపై ఈజీఎస్ సిబ్బంది కి అడిగిన నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

క్రమశిక్షణ కలిగిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో తనను కలిసిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు నియోజకవర్గం లోని అన్ని నియోజకవర్గాల మాదిరిగానే ఇక్కడ కూడా ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో రతన్ సింగ్, నాగయ్య గౌడ్, డి సతీష్ కుమార్, నిరంజన్ ముదిరాజ్, శరన్ గౌడ్, వద్ది చంద్రమౌళి, చెన్నారం రమేష్, పాల్గొన్నారు.

బహుజనకు రాజ్యాధికారం రావాలి

నవ తెలంగాణ -గట్టు

మండల పరిధిలోని మిట్ట దొడ్డి గ్రామన్ని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గం అధ్యక్షులు బలిగేరా రాజు సందర్శించారు బహుజన సమాజ్ పార్టీ మిట్టదొడ్డి గ్రామం లో పర్యటించి పొలంలో దగ్గరికి వెళ్లి పని చేసుకుం టున్నా కూలీలతో బహుజన సమాజ్ పార్టీ గురించి, పార్టీ సిద్ధాంతం ల గురించి తెలియజేశారు. మిరప పంట గురించి తెలుసుకున్నారు ,బహుజనకు రాజ్యాధికారం రావాలి అంటే అది బహుజన సమాజ్ పార్టీ ద్వారా నే తెలిపారు.